# 4

# పరిశుద్ధాత్మను గురించి క్రైస్తవులేమని నమ్ముతారు

భాషలు మాట్లాడడం, అంతేగాక అద్భుతమైన వరాలను ప్రయోగించడం వీట న్నిటికి బాధ్యుడైన పరిశుద్ధాత్ముని గురించి రెండింతల ఆసక్తిని ఈ మధ్య చారిస్ మాటిక్ మూమెంట్ ప్రజల్లో కలిగిస్తుంది. పూర్వ ఆచారాలకు కట్టుబడని అనేక సంఘాలు భాషలు మాట్లాడానికి, స్వస్థత కూడికలు ఏర్పాటు చేసుకోడానికి ఎలాంటి అడ్డంకులు పెట్టకుండ ప్రోత్సాహిస్తున్నాయి.

పరిశుద్ధాత్మని గూర్చిన అంశాన్ని సూటిగా గమనిస్తూ, ఈ రోజున క్రైస్తవులేమని నమ్ముచున్నారు? మనము పరిశుద్ధాత్ముని నమ్ముచున్నాము, అయితే ఆయనను గురించి ఏమని నమ్ముచున్నాము? పరిశుద్ధాత్ముని యొక్క గుణలక్షణాలను, పరిశుద్ధాత్ముని యొక్క పనిని బైబిలు వివరణాత్మకంగా తెలియజేస్తుంది.

### పరిశుద్ధాత్ముని స్వభావలక్షణము

పరిశుద్ధాత్ముడు ఎవరు, ఏంటి, మరియు దేవునితోను యేసుక్రీస్తుతోను పరిశుద్ధాత్మకున్న సంబంధమేమి?

### ఒక వ్యక్తియైయున్నాడు

పరిశుద్ధాత్మ యొక్క ప్రాముఖ్యమైన లక్షణమేమంటే – ఆయన ఒక వ్యక్తి, “అతడు,” “అది” కాదు సుమా! KJV ప్రచురణలో, రోమీయులకు 8:16, “ఆత్మ తానే ... సాక్ష్య మిచ్చుచున్నాడు” (ఆంగ్లంలో నపుంసక లింగంలో ఉంది). గ్రీకులో వ్యక్తిని సూచించుటకు నపుంసక లింగం వాడబడింది. కొన్ని తర్జుమాల్లో “ఆత్మతానే”[1] అని సరిగా ఉంది.

పరిశుద్ధాత్ముడు సాక్ష్యమివ్వడమే కాదు (1 యోహాను 5:6), పరిశుద్ధాత్ముడు వ్యక్తిలా పని చేసాడు. మాట్లాడతాడు (అపొస్తలుల కార్యములు 13:2; 1 తిమోతి 4:1); ఆయన పరిశోధిస్తాడు (1 కొరింథీయులకు 2:10); ఆయన బోధిస్తాడు (లుకా 12:12). ఆయనకు తన చిత్తాన్ని నిర్ణయించే స్వభావమున్నది (1 కొరింథీయులకు 12:11). ఇంకా ఆయన దుఃఖపరచబడగలడు (ఎఫెసీయులకు 4:30). ఈ విధంగా ఒక వ్యక్తిని గురించి మాత్రమే ఈ లక్షణాలున్నట్లు మాట్లాడగలము.

### దైవత్వంలో ఒక వ్యక్తి

దైవత్వం ముగ్గురు వ్యక్తుల సముదాయమైయున్నది: తండ్రియైన దేవుడు, కుమారుడైన దేవుడు, పరిశుద్ధాత్మ దేవుడు. ఈ ముగ్గురు కలిపి “త్రిత్వము” అని పిలువబడుచున్నారు. త్రిత్వమును గూర్చి సంక్షిప్తంగా చెప్పాలంటే, త్రిత్వము అనగా ఒకే దేవుడున్నాడు కాని ఆ

ఒక దైవత్వం మూడు వ్యక్తుల సముదాయమనియు – తండ్రి, కుమార, పరిశుద్ధాత్మడు. "త్రిత్వము" అనే మాటను ప్రత్యేకించి బైబిలు మాట్లాడదు కాని, "దేవత్వము" అనేది (KJV) ప్రచురణ అనువాదాల ద్వారా "త్రిత్వము" స్పష్టమగుచున్నది. అపొస్తలుల కార్యములు 17:29లో "దేవత్వము యొక్క లక్షణాలు" స్పష్టమగుచున్నవి:[2] "దేవుని పిల్లలమైయున్న మనం దేవుని గుణలక్షణాలు, స్వభావం అంటే అదేదో బంగారం వెండి రాయిలాంటి, వాటితో మనుష్యులు చేయు ప్రతిమ లేక విగ్రహం అని భావించకూడదు."

క్రైస్తవులు దైవత్వాన్ని, లేక త్రిత్వాన్ని ఎందుకు నమ్మాలి? ఎందుచేతనంటే, అలాంటి మూడింటిని గురించి క్రొత్తనిబంధన అర్థమయ్యేలా చెబుతోంది. కాబట్టి. ఈ క్రింది వాక్యభాగాలు ఉదహరిస్తున్నాయి:

> "అయితే యేసు వారియొద్దకు వచ్చి – పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధికారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మయొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు" (మత్తయి 28:18, 19).

> "మన ప్రభువైన యేసు క్రీస్తును బట్టియు, ఆత్మవలని ప్రేమను బట్టియు మిమ్మును బతిమాలుకొనుచున్నాను" (రోమీయులకు 15:30).

> "కృపావరములు నానావిధములుగా ఉన్నవి గాని ఆత్మ యొక్కడే మరియు పరిచర్యలు నానావిధములుగా ఉన్నవి గాని ప్రభువు ఒక్కడే. నానావిధములైన కార్యములు కలవు గాని అందరిలో అన్నిటిని జరిగించు దేవుడు ఒక్కడే" (1 కొరింథీయలకు 12:4–6).

> "అయతే మన ప్రభువైన యేసు క్రీస్తు సిలువయందు తప్ప మరి దేనియందును అతిశయించుట నాకు దూరమవును గాక; దానివలన నాకు లోకమును లోకమునకు నేనును సిలువవేయబడి యున్నాము" (2 కొరింథీయులకు 13:14).

> "శరీర మొక్కటే, ఆత్మయు ఒక్కడే; ఆ ప్రకారమే మీ పిలుపు విషయమై యొక్కటే నిరీక్షణ యందుండుటకు పిలువబడితిరి. ప్రభువు ఒక్కడే విశ్వాస మొక్కటే, బాప్తిస్మ మొక్కటే, అందరికి తండ్రియైన దేవుడు ఒక్కడే. ఆయన అందరికిపైగా ఉన్నవాడై అందరిలోను వ్యాపించి అందరిలో ఉన్నాడు" (ఎఫెసీయులకు 4:4–6).

బాప్తిస్మము పొందిన పిదప, "యేసు బాప్తిస్మము పొందిన వెంటనే నీళ్ళలోనుండి ఒడ్డునకు వచ్చెను; ఇదిగో ఆకాశము తెరవబడెను, దేవుని ఆత్మ పావురమువలె దిగి తనమీదికి వచ్చుట చూచెను. మరియు – ఇదిగో ఈయన నా ప్రియ కుమారుడు, ఈయనయందు నేనానందించుచున్నాను యొక శబ్దము ఆకాశమునుండి వచ్చెను" (మత్తయి 3:16, 17). దైవత్వంలోని ఈ ముగ్గురు వ్యక్తులు ప్రత్యేకమైన పాత్రవహిస్తున్నారు. (1) యేసు బాప్తిస్మము పొందినాడు, (2) పరిశుద్ధాత్ముడు దిగివచ్చాడు, (3) మరియు ఆకాశం నుండి దేవుడు మాట్లాడినాడు. ఇక్కడ తండ్రి, కుమార, పరిశుద్ధాత్ముని యొక్క బాంధవ్యం "దైవత్వంలోని" లేక "త్రిత్వంలోని" దైవం అని స్పష్టంగా గ్రాహ్యమగుచున్నది, వివరణాత్మకంగా యున్నది.

దేవుడు ఒక్కడుగాను అదే సమయంలో ముగ్గురుగాను వుండడం ఎలా సాధ్యం? ప్రాథమికస్థాయినుండి ఈ దైవ సారూప్యాన్ని వివరించడానికి అనేక వివరణాత్మక నివేదికలు యివ్వబడినవి. ఉదాహరణకు, భార్య భర్తలు ఒక్కరే అన్న భావార్థమున్నప్పటికి వారిద్దరు వేరు

వేరు వ్యక్తులుగానే వుంటారు గదా. మరో ఉదాహరణ కోడిగుడ్డు పై పెంకు, తెల్లసొన, పచ్చసొన, – పిల్లలకు యివ్వబడుతున్న ఈ చిన్న ఉదాహరణ దైవత్వంలోని ముగ్గురిని వివరిస్తున్నది. కొన్ని సార్లు టీచర్స్ పిల్లలకు వివరించేటప్పుడు మూడు అగ్గి పుల్లలు గీసి మూడింటిని కలిపి చూడు ఒకే మంటగా కనిపిస్తున్నాయి. ఇలా ఎన్ని చెబుతూ పోయినా పూర్తిగా సంతృప్తికరమైన వివరణ యివ్వడం కష్టమే. ఆఖరిగా గమనించనట్లయితే మానవతారీత్యా ఈ త్రిత్వ దేవుని నిర్వచనాన్ని పూర్తిగా గ్రాహ్యం చేసుకోడం కష్టసాధ్యమే కాని బైబిలు స్పష్టముగా చెబుతుంది, కాబట్టి క్రైస్తవులు నమ్మాలి.[3]

పరిశుద్ధాత్ముడు దైవత్వంలో ఒక వ్యక్తి కాబట్టి అతనికి దైవత్వ లక్షణాలు కలవు, స్వభావము కలదు. మానవాకృతి భౌతిక రూపముగా లేకపోయినప్పటికి, దేవుడు ఆత్మ గనుక అదేవిధముగా శక్తిమంతుడు కాబట్టి పరిశుద్ధాత్ముడు కూడ శక్తిగలవాడే ఆయన ఒకే స్థలానికి పరిమితుడైయుండెవాడు కాదు. ఆయన క్రైస్తవులందరిలో ఒకే సమయంలో నివసించేవాడు.

## పరిశుద్ధాత్ముని పని

పరిశుద్ధాత్ముడేమి చేస్తాడు? అపొస్తలుల కాలంలో ఆయనకు పనియున్నది, ఆయన పని చేశాడు, యింకా చేస్తూనేయున్నాడు.

### అపొస్తలుల కాలంలో

ఈ భూమిని విడిచిపెట్టక ముందు ఆదరణకర్తయైన పరిశుద్ధాత్ముని పంపిస్తానని యేసు తన అపొస్తలులకు వాగ్దానం చేశాడు (యోహాను 14:16, 17; 16:7–11) ఆయన వారిని నడిపిస్తూ బోధిస్తాడని కూడ చెప్పినాడు (యోహాను 14:26; 15:26, 27; 16:13–15). యేసు పరిశుద్ధాత్మతో ప్రజలకు బాప్తిస్మమిస్తాడంటూ యోహాను చెప్పినాడు (మత్తయి 3:11 మార్కు 1:8). యేసు యొక్క పరిచర్యకు ముందు (ఆయన పునరుత్థానుడై పరమున కెత్తకమునుపు) యింకా పంపబడలేదు (యోహాను 7:38, 39).

యేసు ఆరోహణమవడానికి కొంచెంముందే, అపొస్తలులు పరిశుద్ధాత్మ వాగ్దానాన్ని వారెప్పుడు ఎక్కడ పొందుతారో అన్న విషయాన్ని తెల్పియున్నాడు: “ఈ సంగతులకు మీరే సాక్షులు. ఇదిగో నా తండ్రి వాగ్దానము చేసినది మీమీదికి పంపుచున్నాను మీరు పైనుండి శక్తి పొందువరకు పట్టణములో నిలిచి యుండుడని వారితో చెప్పెను” (లూకా 24:48, 49). ఇంకా యీ వాగ్దానాన్ని సవిస్తరంగా యేసు సెలవియ్యడం అపొస్తలుల కార్యములలో చూస్తాము:

> ఆయన వారిని కలిసికొని యీలాగు ఆజ్ఞాపించెను – మీరు యెరూషలేమునుండి వెళ్లక, నావలన వినిన తండ్రియొక్క వాగ్దానముకొరకు కనిపెట్టుడి; యోహాను నీళ్లతో బాప్తిస్మము ఇచ్చెను గాని కొద్ది దినములలోగా మీరు పరిశుద్ధాత్మలో బాప్తిస్మము పొందెదరనెను (అపొస్తలుల కార్యములు 1:4, 5).

> “... అయినను పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను, యూదయ సమరయ దేశములయందంతట భూదిగంతముల వరకును, నాకు సాక్షులైయుందురని వారితో చెప్పెను” (అపొస్తలుల కార్యములు 1:8).

అపొస్తలుల కార్యములు 2వ అధ్యాయములో మనమిలా చదువుతాము,

> పెంతెకొస్తను పండుగ దినము వచ్చినప్పుడు అందరు ఒకచోట కూడియుండిరి. అప్పుడు వేగముగా వీచుబలమైన గాలివంటి యొకధ్వని ఆకాశమునుండి అకస్మాత్తుగా, వారు కూర్చుండియున్న యిల్లంతయు నిండెను. మరియు అగ్నిజ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగా అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్ శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి (అపొస్తలుల కార్యములు 2:1-4).

పై వాక్యభాగాలన్నింటిలోనుండి ఎంతో సంక్షిప్తంగా, మనం అర్థంచేసుకో గల్గిన ఈ విషయాలను ఈ క్రిందచూద్దాము:

1. పరిశుద్ధాత్ముడు యివ్వబడతాడని అపొస్తలులకు వాగ్దానము యివ్వబడింది, యేసు ఆరోహణమయ్యేటంతటివరకు వారు పొందలేదు.
2. పరిశుద్ధాత్మ అపొస్తలుల మీదకు దిగి రావడమన్నా పరిశుద్ధాత్మ బాప్తిస్మమన్నా ఒకటే (పరిశుద్ధాత్మలో ముంచబడడం).
3. వారు శక్తి పొందువరకు యెరూషలేములో వేచియుండవలసివచ్చింది.
4. పరిశుద్ధాత్ముడు వచ్చినప్పుడు వారికి శక్తివస్తుంది (పరిశుద్ధాత్మ వచ్చునప్పుడు వారు పరిశుద్ధాత్మలో బాప్తిస్మం పొందుతారు).
5. పెంతెకొస్తు దినమున యెరూషలేములో అపొస్తలుల మీద పరిశుద్ధాత్ముడు దిగివచ్చాడు.
6. కాబట్టి పెంతెకొస్తు దినమునే అపొస్తలులు పరిశుద్ధాత్మ బాప్తిస్మమును పొంది దానిలో కలసివచ్చే వాగ్దానాలను పొందియున్నారు.

అపొస్తలులు, పరిశుద్ధాత్ముని ద్వారా ప్రేరేపింపబడి (సర్వసత్యములోనికి నడిపించబడినారు; యోహాను 16:13), ఆ విధంగా వారు సువార్తను ప్రకటించారు. దాని ఫలితంగా ప్రజలు రక్షించబడినారు (అపొస్తలుల కార్యములు 2:35-41). పరిశుద్ధాత్మ ద్వారా ప్రేరేపించబడిన వాక్యం విన్నారు కాబట్టి ప్రజలు రక్షించబడినారు, "మనము నీతిని అనుసరించి చేసిన క్రియలమూలముగా కాక, తన కనికరము చొప్పుననే పునర్జన్మసంబంధమైన స్నానము ద్వారాను, పరిశుద్ధాత్మ మనకు నూతన స్వభావము కలుగజేయుట ద్వారాను మనలను రక్షించెను" (తీతుకు 3:5) మరియు నీటి ద్వారా ఆత్మద్వారా జన్మించారు (యోహాను 3:5). ఆ విధంగా రక్షించబడిన పిదప పరిశుద్ధాత్ముడు వారిలో జీవించే ఆధిక్యత నొందినారు (అపొస్తలుల కార్యములు 2:38; 5:32).

పరిశుద్ధాత్మ సహాయం ద్వారానే, అపొస్తలులు అద్భుతాలు చేశారు మరియు వారు ప్రకటించిన వాక్యాన్ని దృఢపరిచారు (హెబ్రీయులకు 2:3, 4). దానికి తోడు వారు క్రైస్తవులమీద చేతులుంచడం ద్వారా వారు కూడ పరిశుద్ధాత్మ ద్వారా అధ్భుతాలుచేయగల్గునట్లుగా (అపొస్తలుల కార్యములు 8:14-24) ఈ అద్భుత శక్తులు సామర్థ్యాలు ఆత్మీయ వరాలు ఆది సంఘంలో ఎంతో విస్తారంగా పంచిపెట్టబడ్డాయి (1 కొరింథీయులకు 12; 14; ఎఫెసీయులకు 4:7-16).

అపొస్తలులు ఆ దినాల్లో పరిశుద్ధాత్ముని ద్వారా నడిపించబడినారు, సంఘము మరియు సంఘములోని సభ్యులకు దేవునికి యిష్టులుగా వుండునట్లు ఎలా ప్రవర్తించాలో నేర్పించారు,

బోధించారు. ఆ సందర్భంలో వారు పరిశుద్ధాత్మ ద్వారా నడిపింపబడి వారు ఆ ఆదేశాలను నమోదు చేశారు. అపొస్తలుల బోధ ఈ తరంలోని వారికి క్రొత్త నిబంధనగా వెలసింది.

## నేటి యుగంలో

మొదటి శాతాబ్దంలో పరిశుద్ధాత్ముడు ఏమి చేశాడో ఈ రోజున కూడ అదే చేస్తున్నాడు.

*ఆ దినాల్లో పాపులను మార్చినట్లుగానే యిప్పుడు కూడ మార్చుచున్నాడు.* సంఘ ప్రారంభం నుండి – "దేవుని వాక్యమును" ప్రకటించడం ద్వారా యిప్పుడు చేస్తున్నాడు (లూకా 8:11; యోహాను 3:3, 5; తీతు 3:5; అపొస్తలుల కార్యములు 2 చూడుము).

*క్రైస్తవులకు మరి సంఘాలకు బోధించడానికే పరిశుద్ధాత్ముడు మొదటి శతాబ్దంలో వలె తన పరిచర్యను కొనసాగించాడు,* కొనసాగిస్తున్నాడు. ఇది ఎలా నిర్వహించగలిగినదంటే, మనుష్యులను ప్రేరేపించడంలో వారు క్రొత్తనిబంధనలో ఈ విషయాలు వ్రాసినారు.

*పరిశుద్ధాత్ముడు క్రైస్తవుల్లో ఈ రోజున కూడ నివసిస్తున్నాడు.* పాప క్షమాపణ నిమిత్తమై బాప్తిస్మము పొందిన ప్రతి క్రైస్తవునికి యివ్వబడినది:

> "పేతురు – మీరు మారుమనస్సు పొంది, పాపక్షమాపణ నిమిత్తము ప్రతివాడు యేసు క్రీస్తు నామమున బాప్తిస్మము పొందుడి అప్పుడు మీరు పరిశుద్ధాత్మ అను వరము[4] పొందుదురు" (అపొస్తలుల కార్యములు 2:38).
>
> "మేమును, దేవుడు తనకు విధేయులైన వారికి అనుగ్రహించిన పరిశుద్ధాత్మయు, ఈ సంగతులకు సాక్షులమై యున్నామని చెప్పిరి" (అపొస్తలుల కార్యములు 5:32).
>
> మరియు మీరు కుమారులై యున్నందున, నాయనా తండ్రీ, అని మొఱ్ఱపెట్టు తన కుమారుని ఆత్మను దేవుడు మన హృదయములలోనికి పంపెను (గలతీయులకు 4:6).

క్రైస్తవులముగాయున్న మనకు పరిశుద్ధాత్ముడు అనుగ్రహించబడినాడు. ఆయన మనలో నివసిస్తాడు.[5] పరిశుద్ధాత్మలో మనం "పాలుపంపులు" కల్గియున్నాము (హెబ్రీయులకు 6:4) మరియు "ఆత్మ సహవాసమును" మనం పొందుటకెంతో ధన్యులము (ఫిలిప్పీయులకు 2:1; 2 కొరింథీయులకు 13:14). మరియు మనం ప్రార్థించునప్పుడు మనలను బలపరుస్తాడు.[6]

ఏదెలాగైనా బైబిలు ఏమని చెబుతుందంటే, సంఘం బాల్యదశలోయున్నప్పుడు పరిశుద్ధాత్మడు పనిచేశాడు గాని యిప్పుడు మాత్రం కాదు అని:

*పరిశుద్ధాత్ముడు ఆ దినాల్లో ఆది సంఘములో ప్రేరేపించిన రీతిగా ఈ రోజుల్లో ప్రజలను ప్రేరేపించుట లేదు.* ఆ దినాల్లో గ్రంథకర్తలను ప్రేరేపించియున్నాడు. లేఖనభాగాలు వ్రాయించియున్నాడు. అవి సంపూర్ణమైనవి. మంచి పనులు చేయుటకే దేవుని దైవజనునిగా సిద్ధపరుస్తాయి (2 తిమోతి 3:16, 17; KJV). కావున, ఇక తర్వాత ప్రేరేపణ అవసరం లేదు యివ్వబడలేదు కూడా.

*ఈ రోజుల్లో "పరిశుద్ధాత్మ బాప్తిస్మమంటూ" ప్రత్యేకంగా ప్రజలపై దిగి రావడం లేదు.* అపొస్తలుల సంగతేమో గాని, కొర్నేలి, అతని కుటుంబానికి, మరియు పౌలుకు కూడ ఈ అనుభవం లభించింది (అపొస్తలుల కార్యములు 10; 11). పరిశుద్ధాత్మ బాప్తిస్మం అపొస్తలులకివ్వబడిన వాగ్దానాన్ని నెరవేర్చడమే. అపొస్తలులు పొందిన వాగ్దానాన్ని ఆధారం చేసుకొని దాని నెరవేర్పు కొరకే ఈనాడు క్రైస్తవులు కూడా మేళ్లు పొందుచున్నారు, కాని

ఈనాడు ప్రజలెవరు కూడ పరిశుద్ధాత్మ బాప్తిస్మాన్ని పొందడం లేదు.

*అద్భుతాలు చేయడానికి ఈనాడు పరిశుద్ధాత్ముడు క్రైస్తవులకు సహాయపడడం లేదు.* వాక్యాన్ని స్థిరపచడానికి మాత్రమే పరిశుద్ధాత్మ వరములు యివ్వబడినవి. (హెబ్రీయులకు 2:3, 4; మార్కు 16:20; యోహాను 20:30, 31). అందువల్ల ఈ అద్భుతవరాలు ఏమాత్రము అక్కర లేదు. పౌలుకూడా బాల్యంలోవున్న సంఘానికి ఈ వరాలు సంబంధించి యున్నాయని అన్నాడు, "అసలైన సంపూర్ణమైనది" బయలుపర్చబడినది, అనగా దేవుని వాక్యం సంపూర్ణముగా బయలుపర్చబడినప్పుడు యిక అద్భుతాలు అవసరం లేదు (1 కొరింథీయులకు 13:8-10).

## ముగింపు

క్రైస్తవులు పరిశుద్ధాత్మ గురించి "అంతా, యింతా" తెలుసుకోవచ్చు. క్రైస్తవులు అద్భుతాలు చేయడానికి పరిశుద్ధాత్ముడు వారిని నడిపిస్తున్నాడని గాని, వారిని బాప్తిస్మంతో నింపుతున్నాడని, ప్రేరేపిస్తున్నాడని గాని నమ్మితే మీరు "ఎక్కుగా నమ్ముతున్నట్లు." మీరు గనుక పరిశుద్ధాత్ముడు వ్యక్తి కాదు, దైవత్వంలో ఒకడు కాదు, అని గాని లేదా క్రైస్తవుల్లో జీవించడం లేదు, క్రైస్తవ జీవితం జీవించడానికి వారికి సహాయం చేయడం లేదని గాని నమ్మనట్లయితే అసలు పరిశుద్ధాత్ముని గూర్చి "ఏమీ తెలియని" స్థితిలోవున్నారని నమ్ముచున్నాము. ప్రభువు శరీరంలోని సభ్యులు పరిశుద్ధాత్ముని గురించి బైబిలు ఏమని బోధిస్తుందో అది ఖచ్చితంగా పూర్తిగా నమ్ముతారు అంతకంటే మరేమీ లేదు. పరిశుద్ధాత్ముడెవరో, ఈ రోజుల్లో అతడేమి చేస్తున్నాడో అన్న విషయాల గురించి లేఖన భాగాలు తెల్పుచూ ఎంతో సేదదీర్చుచున్నవి.

---

సూచనలు

[1]పరిశుద్ధాత్మను "Holy Ghost" KJV తర్జుమా (1611) వాడండి, కాని నేడు "ghost" అనేపదం పరిశుద్ధాత్మను వివరించదు "Holy Ghost" అనే పదమును నవీన తర్జుమాలు ఉపయోగించడం లేదు. [2]RSV "దైవం" అని ఉంది. [3]"త్రిత్వం" అనే సిద్ధాంతమును కొందరు నిరాకరిస్తారు. అందులో Unitarians ఉన్నారు. ఒక దైవత్వంలో ముగ్గురు వ్యక్తులు ఉన్నట్టు బైబిలు బోధిస్తుంది. [4]"పరిశుద్ధాత్మ వరము" అనగా పరిశుద్ధాత్ముడు బహు మతిగాయివ్వబడినాడని అర్థము. ఎవరైనా గనుక ఒకసైకిలు బహుమతిగా పొంది నాడంటే నేను ఒక సైకిలును బహుమతిగా పొందియున్నాను అని చెబుతాడు. [5]1 కొరింథీయులకు 3:16, 17; ఎఫెసీయులకు 2:22; 2 తిమోతి 1:4; రోమీయులకు 5:5; 1 థెస్సలొనీకయులకు 4:8; ఎఫెసీయులకు 4:13 చూడుము. [6]ఎఫెసీయులకు 2:18; 3:16; 6:18; యూదా 20; రోమీయులకు 8:26, 27 చూడుము.